ఉదయం దినపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

THE ANDHRA PATRIKA
Regd. H. No. 506

విజయవాడ
మంగళవారం
18—7—73

పేజీలు : 60
వెల : 10పై

కాపీ : 4
వెల : 16 పైసలు

అర్థాలకు కావలెను
[illegible] C/o ఆంధ్రపత్రిక, విజయవాడ-3 కు [illegible]

22 కే. టి. బంగారు & ఆకర్షణీయమైన అందమైన నగలు & వెండి పాత్రలు
మా నీలు నాణ్యతకు ప్రతిరూపము
పాలాల్ & కం.,
[illegible] రతన్ బజారు, మద్రాస్-3

ఆఫ్ఘనిస్తాన్ రిపబ్లిక్‌గా ప్రకటన: రాచరికంపై మాజీ ప్రధాని నాయకత్వాన తిరుగుబాటు

న్యూఢిల్లీ, జులై 17: ప్రభుత్వంపై తిరుగుబాటు జరిగిన అనంతరం ఆఫ్ఘనిస్తాన్ రిపబ్లిక్‌గా ప్రకటించబడినట్లు నేడు ఇక్కడ విడుదలైన కాబూల్ రేడియో ప్రసారం తెల్పింది.

మాజీ ప్రధానమంత్రి సర్దార్ మహమ్మద్ దావూద్ ఈ ప్రకటన చేసినట్లు ఆకాశవాణి మానిటర్ చేసిన ఈ ప్రసారం పేర్కొన్నది. సర్దార్ మహమ్మద్ దావూద్ 1953 లో ప్రధానమంత్రిగా పని చేశారు. దేశంలో గతంలో ఏర్పడింది కుటుంబప్రభుత్వమే మాత్రమేనని చెబుతూ ఆయన తమ చర్యను సమర్థించుకున్నారు.

ఆఫ్ఘనిస్తాన్ దివాళా తీసే స్థితికి వచ్చిన దని ఆయన ఆరోపించారు.

తాము తమ సహచరులు ప్రవేశపెట్టదలచిన మార్పులు నిజమైన ప్రజాస్వామ్యాన్ని ప్రవేశపెట్టి, ప్రజల హక్కులను పరిరక్షించగలవని సర్దార్ దావూద్‌ఖాన్ తెల్పారు.

సర్దార్‌దావూద్‌ఖాన్ త్వరలో దేశ ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగించగలరని మధ్య మధ్య సైనిక సంగీతంలో కొనసాగిన ఈ ప్రసారం తెల్పింది.

కాబూల్ రేడియో మామూలుగా ఉదయం పూట ప్రసారం చేసేమీటర్లలోనే వున్న భాషలో జరిగిన ఈ ప్రసారంలో ఆఫ్ఘనిస్తాన్ రాజు ఎక్కడ ఉన్నారో పేర్కొన లేదు.

సర్దార్‌మహమ్మద్‌దావూద్‌ఖాన్‌ఆఫ్ఘనిస్తాన్ రాజుగారి సోదరిని వివాహం చేసుకున్న వ్యక్తి. ఫక్తూనిస్తాన్ సమస్య పై పాకిస్తాన్‌తో కటినంగా వ్యవహరించాలన్న వైఖరి కలవాడని ప్రతీతి.

పాకిస్తాన్ వాయవ్య సరిహద్దు రాష్ట్రం లోని గిరిజనుల తరఫున మరింత "దేనుగా చర్య" తీసుకోవాలని ఆయన వాదిస్తూ వచ్చారు.

విబంధ విధానం పాతపదికగా విదేశాంగ విధానం

అనంతరం సర్దార్ మహమ్మద్ దావూద్ రేడియో ప్రసంగం చేస్తూ, విబంధ విధానం తమ దేశం విదేశాంగ విధానానికి ప్రాతిపదికగా ఉంటుందని తెల్పారు.

ఆఫ్ఘనిస్తాన్ ఏ సైనిక కూటమిలో చేరదని ఆయన ప్రకటించారు.

ఈ తిరుగుబాటును గూర్చి ఢిల్లీలోని ఆఫ్ఘనిస్తాన్ రాయబారి కార్యాలయం ఎలాంటి వ్యాఖ్య చేయలేదు. దీనిని గూర్చి ఇంతవరకు తమకు ఎలాంటి సమాచారం అందలేదని మాత్రమే ఆ కార్యాలయం అధికారులు తెల్పారు ఆఫ్ఘనిస్తాన్ రాజు, రాణి కాబూల్‌లోనే ఉన్నారో మరెక్కడికైనా వెళ్లారో జూడా వారు చెప్పలేదు.

ఆఫ్ఘనిస్తాన్ రేడియో ఈ ఉదయం చేసిన మొదటి ప్రకటనను, సిమ్లా మానిటరింగ్ స్టేషన్ ఉదయం 8—45 గంటలకు ప్రసారం చేసింది. ఆ ప్రకటన ఇలా పేర్కొన్నది : "ఆఫ్ఘనిస్తాన్‌ను రిపబ్లిక్‌గా ప్రకటించారు. సర్దార్ మహమ్మద్‌దావూద్ ఈఉదయం 8—20 గంటలకు కాబూల్ రేడియో నుంచి ప్రసారమైన ఒక ప్రత్యేక ప్రసంగంలో ఈ ప్రకటన చేశారు.

దావూద్ రేడియో ప్రసంగం

సర్దార్ మహమ్మద్‌దావుద్ తమదేశ విబంధ విధానాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ఇలా తెల్పారు :

"శ్రోతలారా ! దేశంలో ఇప్పుడు ఏర్పాటు అవుతున్నది రిపబ్లికన్ వ్యవస్థ. ఇస్లామ్ మత సారాంశానికి అనుగుణమైనది. ఆఫ్ఘనిస్తాన్ మొట్ట మొదటిసారిగా రిపబ్లిక్‌గా అవతరించిన సమయంలో నేను, నా సహచరులు మిమ్మల్ని అభినందిస్తున్నాం. మీరు మీ విధి నిర్వహణ పట్ల అకవిశ్వాసం కూడా ఆత్మవిశ్వాసంగా ఉండి దేశం సార్వభౌమత్వాధికారాన్ని భద్రతను పరిరక్షించ గలరని విశ్వసిస్తున్నాను.

"ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ విధానానికి విబంధ విధానం ప్రాతిపదికగా ఉంటుంది. మేము ఏ సైనిక కూటమిలోనూ చేరము. ఆఫ్ఘనిస్తాన్ అనుసరించే అంతర్జాతీయ విధానం జాతీయ అభిమతానికి అనుగుణంగా రూపొందించబడింది. ప్రపంచ శాంతి పరిరక్షణకు అది అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంది.

"శాంతి లేనిదే ఏ దేశం తన ఆశలను, ఆశయాలను సఫలం చేసుకోజాలదు. మనదేశం అర్థికాభివృద్ధి సాధనకై మనకు శాంతి ఎంతైనా అవసరం. అందువల్ల అన్ని దేశాలతో శాంతి, స్నేహాలను ఏర్పరచుకోవాలన్నదే ఆఫ్ఘనిస్తాన్ అనుసరించే విధాన ప్రథమ సూత్రం. ఈ విధానాన్ని అనుసరించి ఏ దేశం పట్ల ప్రజలపట్ల ఎలాంటి వివక్షత చూపడం జరుగదు. ఇది మన స్థిర నిశ్చయం. ఆఫ్ఘనిస్తాన్ ప్రజల అభిమతానికి అనుగుణమైనది.

ఆఫ్ఘనిస్తాన్ సంప్రదాయ సిద్ధంగా అనుసరిస్తున్న తటస్థ విధానం విశిష్టత పైనది. అది విస్పష్టమైనది. చిత్తశుద్ధితో కూడినది. ప్రజా సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నది. మిత్ర రాజ్యాలతో తనకు గల సంబంధాలను దవ్యత్యవర్గాల ద్వారా, వ్యక్తిగత సంబంధాల ద్వారా, అంతర్జాతీయ సహకారం ద్వారా మరింత పటిష్టం చేసుకొనడానికి ఆఫ్ఘనిస్తాన్ ప్రయత్నిస్తుంది.

"మానవవ్యవస్థ ప్రపంచ శాంతికి దోహదకరమైన సమితి నియమావళినిగానిగౌరవిస్తుంది.

"పాకిస్తాన్‌తో మనకు ఒక రాజకీయ వివాదం ఉన్నది. ఆ ఒక్క దేశంతోనే మనం వివాదాన్ని పరిష్కరించుకోలేక పోయాం

"నా ప్రసంగం చివరలో నేను మళ్లీ దేశ ప్రజానీకాన్ని అభినందిస్తున్నాను. దేశం కోసం తాము చేయగలిగినదంతా చేసిన దేశభక్తులకు కృతజ్ఞతతెల్పుతున్నాను"

"ఆఫ్ఘనిస్తాన్ చిరకాలం వర్ధిల్లాలి. ఆఫ్ఘన్ రిపబ్లిక్ చిరకాలం వర్ధిల్లాలి."

ఇటలీలో రాజు జహీర్

లండన్, జులై 17: ఆఫ్ఘనిస్తాన్ రాజు జహీర్‌షా ఇటలీలో రోమ్ నగరం సమీపాన ఉన్నారని నేడు ఇక్కడ ఆఫ్ఘన్ రాయబారి కార్యాలయం ప్రతినిధి ఒకరు చెప్పారు.

రాజు జహీర్ ఈ నెలరంభంలో వైద్యం అందుకుంటేందుకు ఇక్కడకు వచ్చి జులై 7 వ తేదీన రోమ్‌కు బయలుదేరి వెళ్లారని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు అంతకు ముందు చెప్పారు.

కాబూల్‌లోని బ్రిటిష్ రాయబారి కార్యాలయం నుంచి ఇంకా ఎలాంటి వార్తలు అందలేదని విదేశాంగశాఖ కార్యాలయం ప్రతినిధి చెప్పారు.

వాక్ రేడియో ప్రకటన

న్యూఢిల్లీ, జులై 17 : ఆఫ్ఘనిస్తాన్‌లో కలిగిన రాజకీయ పరిణామాలను పాకిస్తాన్ రేడియో ఈ మధ్యాహ్నం ఎలాంటి వ్యాఖ్య లేకుండా ప్రకటించింది.

ఆఫ్ఘనిస్తాన్‌లో తిరుగుబాటుదారులు రాచరికాన్ని రద్దు చేసి, రిపబ్లిక్‌ను ప్రకటించారని ఆ రేడియో తెల్పింది.

"పైనిక ప్రభుత్వం ఆఫ్ఘనిస్తాన్ అంతటా అధికారం చెలాయిస్తోంది. ఆదేశాలు జారీ చేస్తున్నది." అని పాక్ రేడియో కాబూల్ రేడియో ప్రసారాలను ఉటంకిస్తూ పేర్కొన్నది.

ఢిల్లీ మౌనం

న్యూఢిల్లీ, జులై 17: ఆఫ్‌గన్ రాజుపై ఆదేశపు ప్రధాని జరిపిన తిరుగుబాటు గురించి, అఫ్ఘనిస్తాన్ రిపబ్లిక్‌గా ప్రకటింపబడటం గురించి ఢిల్లీలో అధికార వర్గాలవారు ఎటువంటి వ్యాఖ్యానం చేయటంలేదు.

అక్కడి పరిస్థితి యింకా స్పష్టంకాలేదనీ, కాబూల్ రేడియో వార్తలు మినహా యింకేవర్తమానమూ అందడం లేదని అధికార వర్గాలవారు అన్నారు. బహిశాకమ్యూనికేషన్‌లోపంవల్ల కాబూల్‌లోని భారత రాయబార కార్యాలయం ఎట్టి సమాచారం పంపలేదు.



ఆఫ్‌గన్ పాక్ సరిహద్దు మూత

పెషావర్, జులై 17 : పాకిస్తాన్, ఆఫ్‌గనిస్థాన్‌ల మధ్య సరిహద్దును నేడు మూసివేశారు. ఇంతకు మునుకు ఆఫ్‌గన్ సరిహద్దు స్థావరమైన టూర్కామ్‌వద్ద పరిస్థితి మామూలుగా వున్నట్లు కనబడుతోంది.

పెషావర్‌లోని ఆఫ్‌గన్ రాయబార కార్యాలయం వీసాలు ఇవ్వడం మానివేసింది. స్థానిక మార్కెట్టులో ఆఫ్‌గాన్ నోట్లను నామేలు ఎవరూ తీసుకోవడం లేదు.

ఆఫ్‌గన్‌లో తిరుగుబాటు జరగటానికి ఒకరోజులో ఎవరూ ఆయుధాలు ధరించరాదని కాబుల్ రేడియో ప్రకటించటానికి సంబంధం కలదని పరిశీలకులు భావిస్తున్నారు.

— — — :o:— — —

జంటనగరాల బ్యాంకి సిబ్బంది సమ్మె

హైదరాబాద్, జులై 17 : జంట నగరాలలోని బ్యాంకు ఉద్యోగులు బరోడా బ్యాంకి సిబ్బంది పట్ల సానుభూతిగా నేటి ఉదయం 10—30 గంటలనుంచి 12—30 గంటల వరకు సమ్మె చేశారు.

చిమన్‌భాయ్‌కి గవర్నర్ ఆహ్వానం

అహ్మదాబాద్, జులై 17 : గుజరాత్ శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకుడుగా ఎన్నికైన శ్రీ చిమన్‌భాయ్‌పటేల్‌కు గవర్నర్ నుండి ఆహ్వానంరాగా వెళ్లి కలుసుకున్నారు. నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా గవర్నర్ శ్రీ చిమన్‌భాయ్‌ని కోరారు. చిమన్‌భాయ్ ఢిల్లీ నుంచి తిరిగివచ్చిన కొద్ది సేపట్లోనే గవర్నర్ ఆయనను ఆహ్వానం పంపారు.

చెన్నారెడ్డితో, గవర్నరుతో బ్రహ్మానందరెడ్డి చర్చలు

హైదరాబాద్, జులై 17: ఆరవ ఆర్థిక విచారణ సంఘం అధ్యక్షులు శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి, తెలంగాణా కాంగ్రెస్ ప్రత్యేక వాదుల నాయకుడు డా. మర్రి చెన్నారెడ్డి ఇవాళ సాయంత్రం రాష్ట్రంలోని పరిస్థితి గురించి చర్చించారు.

శ్రీ వి పురుషోత్తమరెడ్డి బసలో వారు సమావేశమైనారు శ్రీ వల్లూరి బసవరాజు, శ్రీ రాచ నారాయణరెడ్డి, శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి ఇవాళ ఉదయం శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యపై తమ అభిప్రాయాలు తెలియజేశారు

శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని మాట్లాడిన తరువాత వారి సంభాషణ విషయాలు వివరించి అడుగగా డా. చెన్నారెడ్డి యిలా అన్నారు మేము కలిశాము. మేము మాట్లాడుకున్నాము మేము పరిస్థితి సింహావలోకనం చేశాము

డా చెన్నారెడ్డి యింకా యిలా అన్నారు. మేము ఏప్పుడు చెప్పేలా గానే చెబుతున్నాము. ఉభయ ప్రాంతాల వారు ఒకరిపై ఒకరికి విశ్వాసం లేక చెప్పుకుంటే పోరుతున్నారు. చేర్పులే సరి అయిన పరిష్కారం అది లేక పోతే యే ఏర్పాట్లైనా చెప్పేవాటు మళ్లీ ప్రజల అసంతృప్తి పెంచేట్టు చేయవలసి వుంటుంది. ప్రజల ఆమోదం లేని యే పరిష్కారం స్థిరమైన పరిష్కారం కాజాలదు."

తాము ఉభయులను కలుసుకున్నారనీ రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిని గురించి పర్యవసానాలకు చేశామనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియ జేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి యీ పాయంత్రం రాజభవనంలో గవర్నర్ శ్రీ కందుభాయ్ దేశాయ్‌ని కూడ కలుసుకుని మాట్లాడారు.

డా. చెన్నారెడ్డి యివ్వాళ సాయంత్రం రెండు గంటలసేపు తర్వాతనే తమ నివాసంలో భవిష్యత్ పర్యవసానాలు గురించి కాంగ్రెసు ప్రత్యేక వాదులతో సంభాషణలు జరిపారు.

— o —

ఆంధ్ర సమస్యపై జనవాక్య సేకరణ

అశోక్ మెహతా సూచన

బెంగుళూరు, జులై 17 : సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ అశోక్ మెహతా నేడిచ్చిన ఒక పిలుపు సమావేశంలో ఆంధ్ర సమస్యపై మాట్లాడుతూ కేంద్రం ఏదో ఒక నిర్ణయానికి వచ్చి, జకమ్యాం (రిఫరెండం) ద్వారా ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. అయితే అది ఇప్పుడు అంత తొందర సమస్య కాదన్నారు.

దేశంలోని దురదృష్టకరమైన పరిస్థితులు ఉత్పన్నమైనాయని ప్రధాని రాజీనామాచేసి, మధ్యంతర ఎన్నికలకు నిలబడ్డారు. ఇంకా నాలుగు నెలల అర్థాంతరాన్ని అరికట్టగా, ఈలోగా దేశంలో ఏమి జరుగుతుందనేది ఎవ్వరూ చెప్పలేకుండా వున్నారన్నారు. ఆవాస్తవికమైన అర్థిక విధానాల మార్పు ద్వారా అర్థికంగా దేశానికి ఏర్పడిన నష్టాన్ని తప్పించడం ఇప్పటి ప్రధాన సమస్యగా వుందన్నారు.

— — o:o— —

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, జులై 17 : మాజీ—ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి ఇప్పుడు వారం రోజులపాటు ఢిల్లీకి విహారం కలదై వివిధ వర్గాలతో సమాలోచనలు సాగించుకుని నేడు ఢిల్లీ వెళుతున్నారు. ఆయన ప్రధానిని కలుసుకుని రాష్ట్రంలోని పరిస్థితిని వివరించాలని తెలుస్తున్నది.

త్వరలో రష్యన్ నాయకుల భారతదేశ సందర్శనం

మాస్కో, జులై 17: సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్, మాస్కో సోవియట్ ప్రధానమంత్రి శ్రీ అలెక్సి కోసిగిన్ ఈ శరద్ ఋతువులో భారత్ సందర్శిస్తారు. వారి పర్యటనం ప్రత్యేకంగా భారత్ మరియు అప్పటి పరిస్థితిని పురస్కరించుకుని పేరు పొందినదిగా వుంటుంది.

భారత లక్ష్యమంత్రి శ్రీ జగ్జీవన్‌రాం సమ్మె సోవియట్ ప్రధానమంత్రి శ్రీ కోసిగిన్ తోను, సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రి గ్రోమీకోతోను విడివిడిగా చర్చలు జరిపిన సందర్భంలో సోవియట్ నాయకులు తమ భారత సందర్శన సందర్భాన్ని గురించి తెలియజేసినట్లు తెలిసింది. ఈ చర్చలలో శ్రీ జగ్జీవన్‌రామ్, సోవియట్ ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రులతో ఉభయ దేశాలకు సంబంధించిన అనేక విషయాలను గురించి మాట్లాడారు. ప్రపంచంలోనూ, దక్షిణ ఆసియాలోను శాంతి భద్రతల పరిరక్షణ గురించి కూడా ఈ చర్చలలో చర్చించారు.

చర్చలు సమ్యక్కూల వాతావరణంలో జరిగాయని, ఉభయ దేశాల మధ్య ఇప్పుడు నెలకొని ఉన్న పరస్పర స్నేహ సౌహార్ద భావానికి తగినట్లుగానే సాగాయని, చర్చలలో పాల్గొన్న ఉభయ పక్షాలు ఒకరికొకరు అర్థం చేసుకున్నాయని శ్రీ జగ్జీవన్‌రామ్ పి. టి. ఐ. విలేకరికి చెప్పారు. అంతకు మించి ఉభయ పక్షాలలో ఎవరూ చర్చల సరళిపై ఎలాంటి వ్యాఖ్యానం చేయలేదు.

రాజీనామాల విషయమై మధ్యప్రదేశ్ మంత్రుల పట్టుదల

జబల్‌పూర్, జులై 17: ప్రతిరోజు శనివారం నాడు శ్రీ సేథి మంత్రివర్గం నుంచి రాజీనామాలు చేసిన ఐదుగురు మధ్యప్రదేశ్ మంత్రుల అభిప్రాయాలను గురించి హోం శాఖామంత్రి ఉమాశంకర్‌దీక్షిత్ కు తెలియజేయాలని శ్రీ డి. పి. మిశ్రా (మాజీ ముఖ్యమంత్రి) ప్రయత్నించారు కాని వీలు పడలేదు. టెలిఫోన్‌ద్వారా శ్రీ దీక్షిత్‌తో మాట్లాడుదామని శ్రీ మిశ్రా ప్రయత్నించారు. అయితే కేంద్ర మండలి రాష్ట్రాల సమావేశంలో శ్రీ దీక్షిత్‌కు తీరిక చిక్కనందున మాట్లాడటం పడలేదు. రాజీనామా చేసిన ఐదుగురు మంత్రులలో నలుగురితో శ్రీ డి. పి. మిశ్రా మాట్లాడారు. ఐదవ మంత్రి శ్రీ రేడియా సస్వీగా ఉండటం వల్ల తన అభిప్రాయాలు తెలుపవలసిందిగా శ్రీ మహంత్, తమస్‌లాల్‌ను ఆయన కోరారు.

రాజీనామాలను ఉపసంహరించుకోరాదని ఈ ఐదుగురు మంత్రులుపట్టుదలగా ఉన్నట్లు తెలిసింది.

అయితే కాంగ్రెస్ అధిష్టాన వర్గం సర్వాధికారం గలది కాబట్టి, అధిష్టానవర్గం చెప్పినట్లు వింటామని కూడా వారు అన్నట్లు తెలిసింది.

ముఖ్యమంత్రి శ్రీ సేథికి వ్యతిరేకంగా సంతకాల సేకరణజరుగుతున్నదని ఆరి ఆడ్గా మేము సంతకం చేయలేదు, సంతకంచేయమని మరికి చెప్పలేదు. మీకు తోచినట్లు చేయండని మాత్రమే మేము అన్నాం అని మహంత్, తమస్‌లాల్ చెప్పారు.

విద్యుత్ సప్లయి మరికొంత పెంపు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 17 : రామగుండం 'బి' థర్మల్ విద్యుత్ కేంద్రం తొలిగ పని చేయడంవల్లను, జలవిద్యుత్ కేంద్రాలకు చెందిన జలాశయాలలో నీటిమట్టం పెరగడం వల్ల వివిధ పరిశ్రమలకు సరఫరాచేసే విద్యుత్ కోతతో మరికొంత సడలింపు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సడలింపు నిన్నటినుంచి అమలులోకి వస్తుందని ఒక అధికార ప్రకటనలో పేర్కొనబడింది.

ఆహార పదార్థాలు, ఆహార సామాగ్రి పరిశ్రమలకు సరఫరాను 60 శాతంనుండి 75 శాతానికి, ఏపర్యండింటికు రాని హైటెన్షన్—లో సెప్లయ్ పరిశ్రమలకు సరఫరాను 50 శాతం నుండి 60 శాతానికి పెంచారు.

కేటగిరీ 1.A2 పరిశ్రమలకు అవసరమైన విద్యుత్‌తో 90 శాతం వాడుకొనడానికి ఇది వరకే అనుమతినివడింది. నూలు మిల్లులు, రిఫ్రిజరేటర్లు, సిమెంటు పరిశ్రమలకు సరఫరా చేసే విద్యుత్‌లో అన్నివిధములైన ఆంక్షలను తొలగించడానికి నిర్ణయించారు.

సినిమా థియేటర్లు నాలికి అనుమతించిన కోటాకులోబడి, వారు ఎన్ని ప్రదర్శనలు ఇచ్చినా ఆంక్షలు లేవు.

సినిమాలు వస్తువులు నిల్వకలుంచే దుకాణాలవారు, వారికిస్తున్నంచిన కోటాకులోబడి రాత్రి 8 గంటలవరకు విద్యుత్ వాడుకోవచ్చు.

ఈ సడలింపులవల్ల, వీధి దీపాలు మినహా వినియోగదారులందరికీ 75 శాతం విద్యుత్ వాడుకొనే వీలు ఏర్పడింది. పరిస్థితి ఇంకా పూర్తిగా మెరుగుపడనందున విద్యుత్ వాడకం దార్లు పొదుపును కొనసాగించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

పెద్దహోటలుబంకులు, థియేటర్లు, హోటళ్లు రెస్టారెంట్లు, భోజనహోటళ్లు, కెమిస్టులు ట్రగ్గిస్టుల దుకాణాలు మినహా మిగిలిన అన్ని దుకాణాలను, సంస్థలు రాత్రి 7. గం.లకు మూసి వేయాలని నిర్ణయించి 11వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. విద్యుత్‌బోర్డు నుంచి సప్లయిలు తెప్పించడం రాత్రి 7 గం.ల అవ్యాత కూడా దుకాణాలు పుంచుకొనడానికి అవకాశమిచ్చింది. ఇప్పుడు దుకాణాలు 8. గం.ల వరకు పుండ పర్చుటకు, విద్యుత్‌బోర్డు సప్లయి కానప్పుడు 8.30 గం.ల వరకు పుంచుకొనడానికి అవకాశమిచ్చింది.

తమిళనాడులో విద్యుత్ వాడకంపై ఆంక్షలు రద్దు

మద్రాసు, జులై 17 : తమిళనాడులో విద్యుత్ వాడకంపై వున్న ఆంక్ష లన్నింటిని తక్షణం ఎత్తివేశారు. అయితే రాగన్ చివరకు పరిస్థితిని సమీక్షించి, అవసరాన్నిబట్టి కోత విధించడంజరుగుతుందని ప్రభుత్వ ప్రకటన వెలువడింది.

— — :o:— —

తిరువేంద్రంవద్ద బాష్పవాయు ప్రయోగం

తిరువేంద్రం, జులై 17 : ఇక్కడికి 30 కి. మీ. దూరంలోని అటింగల్ తాలూకా ఆఫీసు ముందు ఆహార ధాన్యాల కొరతకు నిరసనగా ధర్నా జరుపడానికి 2000 మంది చేరారని, వారిని చెల్లాచెదురు చేయడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారని తెలుస్తున్నది. మార్కిస్టులు ఆధ్వర్యాన ఈ ధర్నాను సన్నాహాలు జరిగాయి.

బియ్యం రవాణా ఉత్తర్వు సక్రమమని హైకోర్టు తీర్పు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జులై 17 : ఒక సమితి నుండి మరో సమితికి బియ్యం రవాణా చేయరాదు అని 26—4—1972న జారీ అయిన ప్రభుత్వం వారి చేసిన ఉత్తర్వు సమంజసమైనదనీ, బయట ధాన్యాలు సంపాదించే నిమిత్తం ప్రభుత్వం విధానానికి అనుగుణంగా ఆఉత్తర్వు చేయబడిందనీ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పునిచ్చింది.

1967 ఆంధ్రప్రదేశ్ బియ్యం నియంత్రణ చట్ట ప్రకారంగా ఆంక్షల ఉత్తర్వులు అనుసరించి 26—4—72న ప్రభుత్వం వారి చేసిన ఉత్తర్వు చట్ట విరుద్ధమనిగ్రాన్నారు. ఇట్లాంటి నిషేధ ఆదేశాలు ఏర్పరచేటప్పుడు ఆ ప్రాంతాలు ఏ ప్రాంతాలు అనేవి ప్రకటించాలనీ, ఈ ఉత్తర్వులో ఆ ప్రాంతాలు పేర్కొనలేదనీ, ఆ ప్రాంతాలు ఏవో తెలియకుండా ఆంక్షలు విధించడం సరికాదనీ, ఆ ఉత్తర్వు చట్టవిరుద్ధమనీ, ఆ ఉత్తర్వు ఆధారంగా ఈ సమితి నుండి ఆ సమితికి బియ్యం రవాణా చేయడం నేర

గంటల పంచాంగం

శ్రీ ప్రమాదినామ సం. ఆషాఢ బ. తదియ

1973 వ సం. జులై 18 బుధవారం బుధ: బహుళ తదియ: రా. 10.16, ధనిష్ఠ సా. 6.56, వర్జ్యం: రా. 2.34 మొదలు 4.16 వరకు.

1973 వ సం. జులై 19 గురువారం గురు బ. నవమి: రా. 11.01, ఆరిద్ర: రా 8.22, వర్జ్యం: రా. 3.03 మొదలు 4.42 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకు దా
నొరులకు నది సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్రమాదినామ సం. ఆషాఢ బహుళ తదియ
బుధవారం

నీటిపారుదల సమస్యలు

—o:o—

మహారాష్ట్రి నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ వసంతరావు పాటిల్ అధ్యక్షతన ఏర్పరచిన "మంత్రుల నీటిపారుదల వినియోగంలో లోటు పరిశీలన సంఘం" ఇటీవలే ఒక నివేదికని వెలువరించింది. 1951 నుంచి 1972 దాకా పెద్ద, మధ్యరకం నీటిపారుదల స్కీములమీద రు. 2400 కోట్లు పెట్టుబడి అయిందిట ఈ స్కీములవలన ఇంచు మించు 96 లక్షల హెక్టారుల భూమి సాగుబడి అవటానికి వీలు ఉందిట. ఇందులో సుమారు 80 లక్షల హెక్టారుల భూమి మాత్రమే సాగుబడి అవుతోందిట. అంటే, లోటు 13 శాతందాకా ఉందన్నమాట. పెట్టుబడి మొత్తం ఎంత అవి చూస్తే రు. 400 కోట్లతో సమానం అని అంచనా వెయ్యవచ్చు.

పెట్టుబడికి తగిన వినియోగం ఉండటం అనేది అవి పయి సంఘం హెచ్చరించింది. వానలు సరిగ్గా కురవకపోతే ఎంత ఇబ్బంది వస్తుందో దేశంలో ఎన్నోచోట్ల వచ్చిన కరువు పరిస్థితులే తెలుపుతున్నాయి. నీటిపారుదల బాగా జరిగితే వర్షాలు పడకపోయినా ఇంత ప్రమాదకరమయిన పరిస్థితులు ఏర్పడరాదు. ఈవిషయాన్ని అనుశీలించిన మంత్రుల సంఘం వెంటనే ఆయకట్టు అభివృద్ధి చర్యలు జరగాలని చెప్పి, నీటిపారుదల వల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితులను అదుపు చేయడంలో అధికారులకు తోడ్పడే నిమిత్తం మత విషయంగా పరిస్థితి సున్నితంగా ఉండే జిల్లాలలో తక్షణం శ్రద్ధ చూపవలసిన ప్రాంతాలజాబితాలను తయారు చేయాలని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు నిశ్చయించుకున్నాయి.

నిన్న ఇక్కడ మధ్య ప్రాంతీయ మండలి సమావేశంలో ఈ రెండు రాష్ట్రాలలో మత విషయక మైన పరిస్థితిని స్థూలంగా సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయం జరిగింది.

రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ తమ రాష్ట్రాలలో హరిజనులపై జరిగిన అత్యాచారాలను దేశీయాంగశాఖకు తెలియజేస్తాయి. అత్యాచారాలు జరిగినట్లు వార్తలు వెలువడినప్పుడులభిచారులు వాటిని గూర్చి సమర్థవంతంగా దర్యాప్తు జరపకపోతే విధి నిర్వహణలో వారు నిర్లక్ష్యం చేసినట్లే భావించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇవ్వబడింది.

సెహ్యాల్లు, పశులు, జాతుల వారిలో బాగా వెనుకబడిన వర్గాల వారి కోసం ప్రత్యేక పథకాలను రూపొందించాలనీ, విద్య సంస్థలలో ప్రవేశాల విషయంలోను, ప్రభుత్వోద్యోగాలకు రిక్రూట్‌మెంట్ విషయంలోనూ ఈ వర్గాల వారి పట్ల మరింత ఉదారంగా వ్యవహరించాలనీ మధ్య ప్రాంతీయ మండలి నిశ్చయించింది.

దేశీయాంగమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి మధ్య ప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ పి. సి. సేథి, ఉత్తరప్రదేశ్ గవర్నర్ సహోదరులు హాజరయ్యారు.

శ్రీ దీక్షిత్ ఈ రెండు రాష్ట్రాలలోనూ మత సంఘర్షణలను ప్రస్తావించి, మత తత్వ సమస్య జటిలమైనదనీ, దానికెవరు చాలా చరిత్ర ఉన్నదనీ, దాని విషయంలో చురుదంగా వ్యవహరించాలనీ అన్నారు.

జాతి సమైక్యతను సంపాదించవలసిన దురు ఇంతవరకు జరిగిన బ్రమిని సమీక్షించడానికి జాతీయ సమైక్యతా మండలి సారథ్య సంఘం ఒకటి ఏర్పాటు చేయబడినట్లు దేశీయాంగమంత్రి చెప్పడం జరిగింది.

వరదలవల్ల కేరళలో 46 గురి మృతి

తిరువేంద్రం, జులై 17: ఇటీవల వరదల వల్ల, ప్రకృతిసిద్ధమైన ప్రమాదాలవల్ల కేరళ రాష్ట్రంలో 46 గురు ప్రాణాలు కోల్పోయారని, అస్తినష్టం రు 2 కోట్ల 90 లక్షల వరకూ ఉంటుందని రెవిన్యూ మంత్రి శ్రీ టిటిజాన్ చెప్పారు.

కొంత నష్టపడిన పూర్తిగా పాడయిన ఇళ్లు 2248, అలెప్పీ జిల్లాలో 10 వేల ఎకరాలలో పైరు సమూలంగా ధ్వంసం అయిందని ఆయన అన్నారు.

సుందరకాండ

శ్రీమద్రామాయణము
శ్రీయాలజాల పద్మనాభ స్వామి

27 వ సర్గ

ఇత్యుక్తా సీతయా ఘోరా
రాక్షస్యః క్రోధమూర్ఛితాః,
కాశ్చిజ్జగ్ముస్తదాఖ్యాతుం
రావణస్య దురాత్మనః. 1

సీతాదేవి మాటలు విన్నారు—ఆ రాక్షస స్త్రీలు. కోపంతో సీతమీద నిప్పు చిందులు త్రొక్కారు. సీతాదేవి నిర్ణయాన్ని ఆ దుష్ట రాక్షసుడికి రావణుడికి చెప్పడానికి కొందరు వెళ్లారు.

తత స్సీతా ముపాగమ్య
రాక్షస్యో భీమదర్శనాః,
పునః పరుషమేకార్థ
మబ్రువన్నర్థ మర్థవత్. 2

అద్యేదానీం తవానార్య!
ఏతే పాపనిశ్చయే!
రాక్షస్యో భక్షయిష్యంతి
మాంసమే తద్యథాసుఖమ్. 3

మిగిలిన రాక్షస స్త్రీలు కొందరు మరీ భయంకరంగా కళ్లూ చేతులూ తిప్పుతూ సీతాదేవిని బెదిరించి 'ఏ నిచురాలా! బలవంతంగా చావడానికి నిశ్చయించుకుంటున్నావు గాని మా మాట వినుకున్నావు. నీవు మా రాజు ఇచ్చిన గడువు అయిపోవచ్చింది. మహారాజ్ఞుడై లంకేశ్వరుడిలో సుఖంగా కాలం గడుపడానికి ఒప్పుకోనంటావా? గతి ఏమవుతుందో ఆలోచించుకున్నావా? నిన్ను మా చాళ్ల ఘోరంగా తినగలిగి ముక్క ముక్కలు చేసి నీ మాంసం తినే స్తారు. బాగా ఆలోచించుకో! అని మళ్లీ కర్ణకఠోరంగా అదే పాట ప్రారంభించారు.

సీతాం తాభి రనార్యాభి ర్ధృష్టాభి ర్నిశాచరీ
సంతర్జితాం తదా,
రాక్షసీ త్రిజటా వృద్ధా ప్రబుద్ధా
వ్యాజహార హ చేదమ్. 4

ఆలా సీతాదేవిని ఉద్దేశించి బెదిరిస్తూన్న ఆ నీచ రాక్షస స్త్రీల కారుకూతలకి త్రిజట అనే ఒక ముసలిరాక్షసి నిద్రలోంచి మేల్కొని ఆ రాక్షసుల్ని వారిస్తూ ఇలా అన్నది.

('త్రిజట విభీషణుని కూతురు' అని ఒక వ్యాఖ్యాత అన్నాడు. 'వృద్ధ' అంటే వయస్సు పరిణతదనేకాదు మంచీ చెడ్డా తెలిసి ప్రవర్తించే వివేకం కలది అని అర్థం. ఎవరైనా అంతే. వయస్సు మీరడం వేరు తనం కాదు.

అంతవరకూ అది నిద్రపోతూంది. మిగతా వారి ఆరుపులు పిడుగులు పడేట్లుండడం వల్ల ఆ అరుపులకి లది మేల్కొన్నది అని చెప్పడానికి 'ప్రబుద్ధా' అనే ప్రయోగం ఆధారం)

ఆత్మానం భాదతాదార్యా న సీతం
భక్షయిష్యథ,
జనకస్య సుతా మిష్టాం స్నుషాం
దశరథస్య చ. 5

ఒసే! ఆగండి! ఆగండి. ఎంత పిచురాండ్రేపిచురా! ఆ సీతాదేవిని చంపి తినేస్తామని అరుస్తున్నారు. మీకూ మంచీచెడ్డా తెలియదు. నన్ను తినేయండి. ఆమెజోలికి వెళ్లకండి. సీత అంటే ఎవరో తెలుసునా! మహా మునులకు కూడా ధర్మసందేహాలు తీర్చే రాజర్షి జనకుని కూతురు. లోక పూజ్యుడైన దశరథ మహారాజుకు ముద్దు కోడలు.

[పశేషం]

వాటర్‌గేట్ విచారణలో వెల్లడి

నిక్సన్ సంభాషణలన్నీ రహస్యంగా రికార్డింగ్

వాషింగ్టన్, జులై 17: అమెరికా సెనెట్ ఉపసంఘం జరుపుతున్న వాటర్‌గేట్ విచారణలో నిన్న అమెరికా అధ్యక్షుని మాజీ సలహాదారు ఒకరు సాక్ష్యమిస్తూ, గదిలో రెండు సంవత్సరములుగా వైట్‌హౌస్‌లో అధ్యక్షులు జరిపిన సంభాషణలన్నీ రహస్యంగా టేప్ రికార్డు చేయబడినట్లు వెల్లడించటంలో మరొక ఆశ్చర్యకరమైన విషయం బయట పడింది.

ఆయన చెప్పిన విషయాన్ని నిక్సన్ న్యాయవాది శ్రీ బుజహార్డ్ ధృవీకరిస్తూ, అధ్యక్షుడు నిక్సన్ సంభాషణలన్నిటినీ రహస్య పరికరాల ద్వారా రికార్డు చేయబడిన విషయం నాన్నకు తెలియదని ధృవీకరించారు. ఇటువంటి రహస్య సంభాషణం టేప్ రికార్డులను నింటె, డెమొక్రాటిక్ పార్టీ కార్యాలయంలో జరిగిన సంగతులను రహస్యంగా శ్రీ నిక్సన్ తెలుసుకుంటున్నారా లేదా అనే విషయం స్పష్టం కాగలదని, అయితే శ్రీ నిక్సన్ సంభాషణలను బహిరంగం చేయటం వలన విదేశాలతో అమెరికాకు గల సంబంధాలు దెబ్బతింటాయి.

ఇటీవల శ్రీ జెబ్రెవ్ అమెరికాను సందర్శించినప్పుడు ఆయనతో శ్రీ నిక్సన్ జరిపిన సంభాషణలను కూడా రహస్యంగా రికార్డు చేశారా అని అధ్యక్ష భవనం ప్రతినిధిని అడుగగా ఆయన ఏ విషయమూ చెప్పలేదు.

నిన్న విచారణ సంఘం ఎదుట పై ఆశ్చర్యకర విషయాలను వెల్లడించిన శ్రీ అలెగ్జాండర్ బటర్‌ఫీల్డు ప్రసంగిస్తూ, శ్రీ నిక్సన్ సంభాషణలను రికార్డు చేయటానికి ఏయే పరికరాలను వుపయోగించినదీ వివరించారు. ఈ రహస్య రికార్డింగుల కార్యక్రమం 1970 నుండి ప్రారంభమైనట్లు ఆయన చెప్పగా నిక్సన్ న్యాయవాది మిటుకు యూ రికార్డింగులు 1971 శీతాకాలంనుండి ప్రారంభమైనట్లు తెలియజేస్తూ ఒక లేఖ వ్రాశారు. ఈ సంవత్సరం మే నెల వరకు శ్రీ బటర్‌ఫీల్డు శ్రీ హాల్డ్‌మన్‌కు సహాయకునిగా పని చేశారు. శ్రీ హాల్డ్‌మన్ వైట్ హౌస్‌లో నిక్సన్ ప్రత్యేక అధికారులలో ఒకరు.

తమ విచారణ సంఘం ఎదుట సాక్ష్యం యివ్వటం అధ్యక్షభవనం అధికారులకు తెలుసునని, అన్ని ప్రశ్నలకు నిష్కపటంగా సమాధానాలు చెప్పమని వారు ఆనుమతించినారని శ్రీ బటర్‌ఫీల్డు పేర్కొన్నారు.

శ్రీ బటర్‌ఫీల్డు చెప్పిన దానిని గమనిస్తే, వాటర్‌గేట్ వ్యవహారం విషయం తమకు ముందుగా తెలియదని బుజహార్డు చేసుకోవటానికి శ్రీ నిక్సన్ రహస్య టేప్‌లను విచారణ సంఘానికి పంపే అవకాశం కలదని పరిశీలకులు భావిస్తున్నారు.

అధ్యక్ష భవనంలో తాము శ్రీ నిక్సన్ జరిపిన సంభాషణలను రికార్డు చేయటానికి శ్రీ నిక్సన్ ఎలెక్ట్రానిక్ పరికరాలతో గల సాధనాలను వుపయోగించినట్లు శ్రీ వాటర్‌ఫీల్డు తెలియజేశారు.



మధ్య ప్రాంతీయమండలి నిర్ణయం

మత సంఘర్షణల నివారణకు చర్యలు

న్యూఢిల్లీ, జులై 17: మత సంఘర్షణల వల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితులను అదుపు చేయడంలో అధికారులకు తోడ్పడే నిమిత్తం మత విషయకంగా పరిస్థితి సున్నితంగా ఉండే జిల్లాలలో తక్షణం శ్రద్ధ చూపవలసిన ప్రాంతాలజాబితాలను తయారు చేయాలని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు నిశ్చయించుకున్నాయి.

నిన్న ఇక్కడ మధ్య ప్రాంతీయ మండలి సమావేశంలో ఈ రెండు రాష్ట్రాలలో మత విషయక మైన పరిస్థితిని స్థూలంగా సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయం జరిగింది.

రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ తమ రాష్ట్రాలలో హరిజనులపై జరిగిన అత్యాచారాలను దేశీయాంగశాఖకు తెలియజేస్తాయి. అత్యాచారాలు జరిగినట్లు వార్తలు వెలువడినప్పుడులభిచారులు వాటిని గూర్చి సమర్థవంతంగా దర్యాప్తు జరపకపోతే విధి నిర్వహణలో వారు నిర్లక్ష్యం చేసినట్లే భావించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇవ్వబడింది.

సెహ్యాల్లు, పశులు, జాతుల వారిలో బాగా వెనుకబడిన వర్గాల వారి కోసం ప్రత్యేక పథకాలను రూపొందించాలనీ, విద్య సంస్థలలో ప్రవేశాల విషయంలోను, ప్రభుత్వోద్యోగాలకు రిక్రూట్‌మెంట్ విషయంలోనూ ఈ వర్గాల వారి పట్ల మరింత ఉదారంగా వ్యవహరించాలనీ మధ్య ప్రాంతీయ మండలి నిశ్చయించింది.

దేశీయాంగమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి మధ్య ప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ పి. సి. సేథి, ఉత్తరప్రదేశ్ గవర్నర్ సహోదరులు హాజరయ్యారు.

శ్రీ దీక్షిత్ ఈ రెండు రాష్ట్రాలలోనూ మత సంఘర్షణలను ప్రస్తావించి, మత తత్వ సమస్య జటిలమైనదనీ, దానికెవరు చాలా చరిత్ర ఉన్నదనీ, దాని విషయంలో చురుదంగా వ్యవహరించాలనీ అన్నారు.

జాతి సమైక్యతను సంపాదించవలసిన దురు ఇంతవరకు జరిగిన బ్రమిని సమీక్షించడానికి జాతీయ సమైక్యతా మండలి సారథ్య సంఘం ఒకటి ఏర్పాటు చేయబడినట్లు దేశీయాంగమంత్రి చెప్పడం జరిగింది.

నెల్లూరులో విద్యార్థుల నిర్ణయం

పరీక్షల వాయిదా లేదా బహిష్కరణ

నెల్లూరు, జులై 17: అధ్యాపకులు సమ్మె చేస్తున్న దృష్ట్యా పరీక్షలను కనీసం పది రోజులయినా వాయిదా వేయవలసిందిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని కోరదానికి ఇక్కడ జరిగిన బిల్లులోని వివిధ కళాశాలల విద్యార్థుల సమావేశంవారు నిశ్చయించారు. తమ కోర్కె ఆమోదించకపోతే పరీక్షల బహిష్కరించడానికి కూడా నిర్ణయించారు.

హైదరాబాద్, జులై 17: కేంద్ర ఉపమంత్రి శ్రీ జి. ఆర్. అన్సారీ బెంగుళూరునుంచి నేడిచ్చటికి వచ్చి 21వ తేదీన విమానంలో ఢిల్లీ వెడతారు.

1970 లో కంబోడియాపై రహస్య దాడులు: అమెరికా ఒప్పుకోలు

వాషింగ్టన్, జులై 17: 1970లో కంబోడియా అనుసరిస్తున్న తటస్థ విధానాన్ని అమెరికా అధికారికంగా గౌరవించిన సమయంలో కంబోడియాపై రహస్యంగా బాంబులదాడికి, అధ్యక్షుడు నిక్సన్ ఆదేశాలు పంపినట్లు అధ్యక్షభవనం నిన్న వెల్లడించింది.

అమెరికా రక్షణశాఖ చేసిన సిఫారుసులు ప్రాతిపదికగా అప్పుడు శ్రీ నిక్సన్ యీ దాడులకు ఆమోదించారు. 1970 దాడులగురించి యుటీవల ఒక రికార్డ్ విమానదళ అధికారి బయటపెట్టారు.

ఈ దాడులకు అనుమతి యివ్వటం జరిగిందనీ, అయితే రేలకద్దిన యుద్ధ పరిస్థితి, తటస్థ పరిస్థితుల దృష్ట్యా ఏటిని రహస్యంగా అట్టిపెట్టవలసి వచ్చిందనీ అమెరికా రక్షణమంత్రి స్కిల్‌సింగర్ తెలియ జేశారు. 1970 ఫిబ్రవరి నుండి దక్షిణ వియత్నాం సరిహద్దున గల కంబోడియా భూభాగాలలో కమ్యూనిస్టు స్థావరాలుగా పరిగణించబడిన ప్రాంతాలపై అమెరికా బి—52 బాంబర్లు దాడులు జరిపాయి.

ముస్లిం మతతత్వ ప్రకోపం: వాజ్‌పాయ్ హెచ్చరిక

హుబ్లి, జులై 17: దేశంలో ముస్లిం మత దురభిమాన తత్వం ఆసరా రూపాలలో తలఎత్తుతున్నదని జనసంఘం నాయకుడు శ్రీ అతుల్ బిహారీవాజపాయ్ హెచ్చరించారు.

పార్టీ సర్వప్రతినిధి సభలో రాజకీయ తీర్మానంపై చర్చ ప్రారంభిస్తూ ఎన్నికలలో స్వప్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ ముస్లిం మతతత్వం వ్యాపించడానికి తోడ్పడుతున్నదని శ్రీ వాజపాయ్ ఆరోపించారు.

జాతీయ సమైక్యత విషయంలో కాంగ్రెసుకు నిజంగా చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఉంటే ముందు కేరళలో ముస్లిం లీగ్ తో పొత్తు వదలు కోవాలి. కాంగ్రెస్‌ను నాశనం చేయడానికే ముస్లిం లీగ్ నాయకులు కృత నిశ్చయంతో ఉన్నారు. సమయం నుంచి పోకముందే వాళ్ల పిడికిలి నుంచి కాంగ్రెస్ బయటపడాలి" అని వాజపాయ్ హెచ్చరించారు

కేరళలోని సి. పి. ఐ. నాయకత్వాన ఏర్పడ్డ మంత్రిమండలివర్గంలో కాంగ్రెస్ ముస్లిం లీగ్ కూడా భాగస్వాములుగా ఉన్నాయి

వందేమాతరం

'వందేమాతరానికి' అభ్యంతరం చెప్పడం, పచ్చి జాతివిద్రోహకార్య 'జనగణమన'కు ఎంత గౌరవప్రపత్తులు ఉన్నాయో వందేమాతరానికి కూడా అంతే. వందేమాతరం పట్ల ఎవరు అగౌరవంగా ప్రవర్తించినా జనసంఘం సహించదు అని వాజపాయ్ స్పష్టం చేశారు. జనసంఘం మత సంస్థ ఆరోపణకు ఖండించారు. జనసంఘంలో ముస్లింలు న్నారని వోట్ల కోసం జాతీయ ప్రయోజనాలను జనసంఘం ఎన్నటికీ బలిపెట్టదని వాజపాయ్ అన్నారు.

రాష్ట్రాలలో సుస్థిరమైన ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోగలమన్న ప్రధానమంత్రి మాటలు వమ్మైనాయని, ఎన్నికలు జరిగిన సంవత్సరంపైన కాలంలోనే దేశంలో రాజకీయ సంక్షోభం, అస్థిరత ఏర్పడ్డాయని ఈ పరిస్థితే కొనసాగితే ఈ సారి ఎన్నికల నాటికి శాంతి భద్రతలను కాపాడటం కూడా తీవ్ర సమస్య అయి కూర్చుంటుందని ఆయన హెచ్చరించారు.

ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో పోలీసుల తిరుగుబాటు విషయం ప్రస్తావించి, పోలీసులలో గాని, సైన్యంలో గాని ట్రేడ్ యూనియన్ పద్ధతిని ఉమ్మడిగా హక్కులు పొందినో ఏపద్ధతిగాని జనసంఘం ఒప్పుకోదని, అయితే వాళ్ల కూడా మానవులు గనుక సమస్యలు పుంటాయి గనుక స్టాఫ్ ఆసోసియేషన్లకు ఏర్పాటు చేసుకోవచ్చునని ఆయన సూచించారు.

వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీలో తలెత్తిన తగాదాల సంగతి 'ఇండికేట్‌కో మరో 'సిండికేట్' తయారవుతోందని కాంగ్రెస్ వాదులలో అధికార తాబేదారులయిన ఉత్తమ రాజకీయాలకు ప్రమాదకరమని అన్నారు. దేశంలో ముస్లిం మత తత్వం ప్రకోపించకుండా, కాంగ్రెస్ విధానాలు నియంత్రణానికి దారి తీయకుండా పొరుగు టానికి ప్రతిపక్షాలు జనసంఘంలో చేతులు కలపాలని శ్రీ వాజపాయ్ కోరారు. ప్రతి పక్షాలు తమలో కలవక పోయినా జనసంఘం ఒంటరిగానైనా పోరాటం సాగిస్తుందన్నారు.

—o:o—

భారత్—జపాన్ ప్రజల ప్రయోజనానికి సంబంధాల పెంపు

శ్రీ బ్రహ్మానందరెడ్డి బాటవు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జులై 17: భారత్, జపాన్ ఉభయ దేశాల ప్రజల పరస్పర ప్రయోజనాల సాధన కోసం, యీ రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాలను అభివృద్ధి చేయటం, మెరుగుపరచటం ఆవశ్యకమని ఆరవ ఆర్థిక విచారణా సంఘం అధ్యక్షులు, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

భారత్—జపాన్ మైత్రీసంఘం (ఇండో—జాపనీస్ ఫ్రెండ్‌షిప్ అర్గనైజేషన్, వి. జె. ఎస్.ఒ.) యొక్క, నిర్వాహక మండలి—మేనజింగ్ కౌన్సిల్—సమావేశానికి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షత వహించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సమావేశం సోమాజీగూడాలోని ఆయన నివాసంలో జరిగింది.

వివిధ రంగాల్లో ప్రధానంగా సాంకేతిక అనగా టెక్నాలజీ రంగంలో ఎన్నడూ ఆగటం అనేది లేకుండా వేగవంతంగా పురోభివృద్ధి చెందుతున్న జపాన్ నుంచి భారత్ నేర్చుకొని మేలు పొందవలసిన చాలా ఉన్నది, అని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఇంకా బాగా సద్విహితమైన సంబంధాలు రెండు దేశాలమధ్య నెలకొల్పుగా భారత్—జపాన్ మైత్రీ సంఘం నిర్మాణాత్మకమైన కార్యకలాపాలను ఇంకా ఎక్కువగా చేపట్టాలని ఆయన చెప్పారు.

భారత్ జపాన్ మైత్రీ సంఘం మేనేజింగ్ కౌన్సిల్ ప్రతినెలాజపాను గురించి ఒక రవుంపు టేబిలు సమావేశం జరుపుటకు, జపానీస్ భాషా అధ్యయన తరగతులను ప్రారంభించేందుకు 1973 సెప్టెంబరు 1వ తేదీన, తమ జి. జె. ఎస్. ఒ. వార్షికోత్సవం జరపటానికీ, ఒక సమాచార కేంద్రం—ఇన్‌ఫర్మేషన్ సెంటర్ ప్రారంభించేందుకు, 1973 అక్టోబరు 2వ జపాన్ పౌండేషన్ దినోత్సవ నిర్వహణకూ, ఒక మాసపత్రిక (మంథలీ బులెటిన్) ప్రచురించేందుకు, జపాన్‌కు పర్యటనలని ఏర్పాటు చేయుటకు నిర్ణయించింది.

సమావేశానికి హాజరైన వాళ్లలో మాజీ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య, శ్రీ ఎం. వి. సుబ్బారావు, జనరల్ మేనేజరు, ఆంధ్రబ్యాంక్ (జి. జె. ఎస్. ఒ. కోశాధికారి) నురియు శ్రీమతి గాడ్‌ఫ్రే ఎం.ఎల్.ఎ. కూడా ఉన్నారు.

—o:o—

మంత్రి శ్రీ బహుగుణ విజయవాడ కార్యక్రమం

హైదరాబాదు, జులై 17: కేంద్ర వార్తాసాకర్యాల మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ ఈ నెల 19వ ఢిల్లీ నుంచి విమానంలో హైదరాబాద్ వచ్చి, అరోజే విమానంలో విజయవాడ వెడతారు. ఆరోజు రాత్రి తిరిగి విజయవాడనుంచి కారులో హైదరాబాద్ చేరతారు. మరునాడు విమానంలో ఢిల్లీ వెడతారు.

—o—

జంటనగరాలలో నెయ్యి అమ్మకం నిలుపుదల

హైదరాబాద్, జులై 17: సచివాలయం వద్ద, లాల్‌పేటలోని పాలప్రాణికుల వద్ద నెయ్యి అమ్మకాలు నిలిపివేశారు. దుర్భిక్ష పరిస్థితులవల్ల పాల ఉత్పత్తి తగినందున తామే నెయ్యి వగైరాలు ఉత్పత్తి చేయలేక పోతున్నామని వివరిస్తూ సాటి అభివృద్ధి శాఖవారు నోటీసు ప్రకటన చేశారు.

ఉస్మానియా ఎల్.ఎల్.బి.

హైదరాబాద్, జులై 17: ఉస్మానియా యూనివర్సిటీ ఎల్. ఎల్. బి. మొదటి సంవత్సరం కోర్సు ఆగస్టు 6 నుంచి ప్రారంభం కావలసింది. ఆ నెల 27 నుంచి ప్రారంభం కాగలదని యూనివర్సిటీ ప్రకటన జరిగింది.

రైల్వే చీఫ్ మెకానికల్ ఇంజనీరు

హైదరాబాద్, జులై 17: శ్రీ ఎస్. ఏకాంబరం, మద్రాసులోని కాంట్రాక్టర్ కొచ్ ఫ్యాక్టరీ మెకానికల్ వర్క్‌షాపు మూసివేయటంలో ఈ నెల 13వ దక్షిణమధ్య రైల్వే చీఫ్ మెకానికల్ ఇంజనీర్‌గా సేలపు మీద వెడుతున్న శ్రీ హెచ్. ఎల్. చోప్రా నుంచి పదవీ స్వీకారం చేశారు.

దినఫలం

18-7-1973 బుధవారం

శక సం. 1895 ఆషాఢమాసం 27

మేషం:—మృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మీరు నిపుణులనుతెలుసుకోవాలి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

